1. దైవాత్మా దిగుము ప్రవక్తలు - పూర్వంబు నీదు -ప్రేరణవలనఁ బ్రవచించిరి = పావురమా దిగి - మాలో వసించుము-పాపుము చీఁకటి- వెలుఁగుచు మాలో ॥దైవాత్మా॥

2. రమ్ము ఓ యున్నతంపు ఆత్మా - నాలుగు దెసల-నుండి మమ్ముల నావ రించు= రమ్ము రమ్ము దిగి = యెండిన యెముకలు-గానగు లోకుల -మీదికి ముదమున ॥దైవాత్మా॥

3. మే మజ్ఞానాంధకారమునను - మునిఁగితిమి గాన - చెదరఁగఁజేయు మంధకారము = పామర జనులకుఁ-బేర్మితొ నొసఁగు ను- జ్ఞాన ప్రకా శము - నిల్పుము మాలో ॥దైవాత్మా॥

- మామిళ్ల యెషయా

## 239 పరిశుద్ధాత్మకొరకుఁ బ్రార్థించుట

రా - ముఖారి (చాయ: యేసు కరుణ) తా- అట

ఆత్మా నడుపు స-త్యము లోని కిపుడే - యాత్మా నడుపు = ఆత్మా నీ సాయంబు - నధికంబుగా నిచ్చి -ఆత్మానందముతో దై-వారాధనమున॥ కాత్మా॥

1. ఘోర కలుషంబుల- దూరంబుగాఁ దోలి = పారమార్థిక బుద్ధిఁ-గోరు నట్టులను ॥ఆత్మా॥

2. అంధత్వంబు వలన - మందమైయుండు మా = డెందంబు లెల్ల నీ యందు వెలుఁగుటకు ॥ఆత్మా॥

3. నిర్మల హృదయంబు - నిరతంబు మా కిచ్చి = కూర్మిన్ నీ వరములఁ- గూర్చి దీవించి ॥ఆత్మా॥

4. సకల మానవులతో - అకలంక శుభవార్తఁ = బ్రకటించు బలజ్ఞాన - నిక రంబు నిచ్చి ॥ఆత్మా॥

5. దీవించి పంపు మో దైవాత్మా మమ్మును భావజ్ఞాన మొసంగి - ప్రభు సేవలోన ॥ఆత్మా॥

-తూలూరి కొర్నేలియస్



## 240 *Our Blest Redeemer, ere He Breathed*

1 శ్రీ యేసు స్వామి తిరిగి
మోక్షంబుఁ జేరగా
ఒక్కాదరణకర్తను
ఒసంగెను.

2. ఆ దేవునాత్మ ప్రీతిగా
మదిన్ వసించుచు
విధేయులైన మనల
పాలించును.

3. సద్గుణ మున్న మనకు
ఆ యాత్మ దానము
శోధించు దుష్టుని సహా
జయించును.

4. ఓ దేవునాత్మ, మమ్మును
విశుద్ధిపర్చుము
మా హృదయంబులో సదా
వసించుము.

-హేరియట్ ఆబర్

అను జేకబ్ చేంబర్లేన్

## 241 *Gracious Spirit, Holy Ghost*

1. దివ్య పావనాత్మ, నీ
యీవు లన్ని మంచివి
నీదు ముఖ్యదానమీ
-దివ్య ప్రేమయే-

2. ప్రేమ దయచూపును
ప్రేమ దీర్ఘశాంతము
మృతికన్న బలము
- దివ్య ప్రేమయే-

3. కాలజ్ఞాన మంతయు
కొట్టి వేయబడును
ప్రేమ నిత్య ముండును
- దివ్య ప్రేమయే -

4. దృష్టిగా విశ్వాసము
మాఱఁగా నిరీక్షణ
యనుభవమౌఁ గాని
- ప్రేమ నిత్యమే-

5. విశ్వాస నిరీక్షణ
ప్రేమ లీ మూడుండును
కాని శ్రేష్ఠమయినది
-దివ్య ప్రేమయే-

6. పావనాత్మ! స్తోత్రము
నీకుఁ జేయు వారము
మాకు దయచేయుము
-దివ్య ప్రేమయే -

క్రిస్టఫర్ వర్డ్స్ వర్త్

అను: బర్నార్డ్ లూకాస్